

# సిగ్గూ పూబంతి

–కొడమర్తి శ్యాంప్రసాద్



**పె**ళ్ళి పందిరి అందంగా అలంకరించబడి ఉంది. పెళ్ళి వారితో హాలు కళకళ లాడుతోంది. వధూవరులు ఒకరి పక్క ఒకరు పొందికగా కూర్చున్నారు.





**సౌమ్య అలా ఒర్పుగా, నేర్పుగా కూర్చున్న తీరు బంధుమిత్రుల ప్రశంసలను అందుకుంది. 'చూడు! ఎంత నెమ్మదో పెళ్ళి కూతురికి! ముత్యంలా ఉన్న ఈ పిల్లకి ఆ సిగ్గు మరీ అందాన్నిస్తోంది' అంటున్నారు ఎవరో పెళ్ళికొచ్చిన వాళ్ళు. సౌమ్య ఆమాటలు విన్నా విననట్టు అలాగే ఒదిగి కూర్చుండి పోయింది. కాని మనసు మాత్రం రెక్కలు విప్పుకొని ఒక్కసారి వెనక్కి ఎగిరిపోయింది.**

తన చిన్నప్పుడు చాలా చలాకీగా ఉండేదిట. తమ్ముడు పుట్టాక తన ఆటపాటల పట్ల శ్రద్ధ వహించే వారే లేకపోయారు. పైగా ఎందుకో తెలియదు కాని అమ్మా, నాన్న చిన్నప్పటి నుంచీ ఒకటేలా దెబ్బలాడుకునే వారు. నాన్న ఆఫీసు నుంచి రాగానే అమ్మమీద విరుచుకుపడే వాడు. అమ్మ మొదట్లో అయితే నోరెత్తేది కాదు. కాని రాను రాను తను కూడా రాటుదేలిపోయింది. మాటకి మాట అంటించడం మొదలుపెట్టింది. ఇలా ఈ జడివానల్లో పెరిగిన నాకు తరువాత తరువాత నాన్న అమ్మమీద పిడుగులు కురిపించడం వరకూ తెలుసు? ఇలా ఒకటా రెండా! ఎన్నో రోజులు మా జీవితాల్లో దొర్లుకుంటూ పోయేవి. నాన్నకి అమ్మంటే ఇష్టం ఉండేది కాదు. అమ్మకి నాన్నంటేనూ అంతే. అమ్మకి అసలు వేరే సంబంధం ఖాయం అయిందిట కాని, అతడు నిశ్చితార్థం అయిన కొన్నాళ్ళకి యాక్సిడెంట్‌లో పోవడం వల్ల మేనరికం చేసుకున్నట్టవుతుందని, ఇంక వేరే సంబంధాలు వెతకడం ఇష్టంలేక అప్పటికి ఇంకా చదువుకుంటున్న నాన్నని ఒప్పించి అమ్మతో పెళ్ళి జరిపించేశారుట. కాని నాన్నకి ఇష్టంలేదు. కాలేజీ చదివే రోజుల్లోనే గౌరి అనే అమ్మాయితో ప్రేమవ్యవహారం జరిగేదట. కాని ఇలా అమ్మ పెళ్ళి చెడిపోవడంతో నాన్న మీద ఒత్తిడి చేసి ఈ పెళ్ళి జరిపించారుట. పేరుకు పెళ్ళి జరిగిందే కాని మనసులు కలవలేదు. ఎవరిదారి వాళ్ళదే అయింది. పెళ్ళయిన తరువాత తప్పదన్నట్టు ముందు నేను, ఆ తరువాత ఐదేళ్ళకి తమ్ముడు పుట్టుకొచ్చాం. అమ్మకు ముందు నాతోనే ఎక్కువ కాలక్షేపంగా ఉండేది. నాన్న ఆఫీసుకు వెళ్ళిన తరువాత నాకు స్వేచ్ఛగా ఉండేది. తమ్ముడు చదువులోకి వచ్చేసరికి నాకు క్షణం తీరిక ఉండేదికాదు. తమ్ముడు పెరిగే కొద్దీ నాన్నకు తమ్ముడి పట్ల ప్రేమ ఉండేది కాని అవసరం లేని, ఇష్టంలేని పెళ్ళికి గుర్తుగా నన్ను మట్టుకు అంతదూరంలోనే ఉంచేవారు.

నేనూ పెద్ద దాన్నయ్యాను. అంతవరకు కొంతలో కొంతయినా నన్ను చూసి ఆనందించే అమ్మ కూడా నన్ను చూసి బెంగపడటం, భయపడటం మొదలెట్టింది. పైచదువులు చదవాలని నాకు ఉన్నా నాన్న మాత్రం నిన్ను ఇంటరు వరకు చదివించడమే గొప్ప! ఇంక చదువు మాట ఎత్తొద్దు. ఇంట్లో కూర్చుని పనీపాట నేర్చుకోమన్నాడు. అమ్మకూడా ఇంట్లో తనకు తోడు దొరికినందుకు సంతోషించిందే కాని నా చదువు విషయంలో నాన్నతో పట్టు పట్టలేదు. ఒక వేళ అడిగినా వినే మనిషి కాదుగా నాన్న.

ఇంక తమ్ముడు నా తరువాత చదువులో వెనకపడుతూ వస్తున్నా నాన్న ప్రోత్సాహంతో నెమ్మదిగా లాక్కొస్తున్నాడు. వాడు ఏమాత్రం చదవకపోయినా నాన్న నన్ను తిట్టిపోసేవాడు.

'ఎద్దులా అలా ఎదిగావ్! కాస్త తమ్ముణ్ణి చూడచ్చుగా! వాడికి నాలుగు అక్షరాలు నేర్పితే ఛస్తావా' అనేవాడు. అంతే తన తెలివితేటల్నీ, చదువుని నాన్న



గుర్తించినట్టుగానే సంతోషించి, తమ్ముడికి రోజూ కూర్చోబెట్టి చదువు చెప్పేది. వాడి హోంవర్కు కూడా తానే చేయాల్సి వచ్చేది. వాడు కూడా ఇంట్లో పరిస్థితి పసిగట్టి తనను పెద్దగా లక్ష్యపెట్టేవాడు కాదు.

రానురాను వాడు పైచదువులకి వచ్చేసరికి నేను ఇంక ఇంట్లో నాన్న దృష్టిలో ఎందుకూ పనికిరాని దాన్ని అయిపోయాను. అమ్మకి మాత్రం నేను ఎదిగి పోయానని, గుండెలమీద కుంపటిలాగా ఉన్నానని బాధపడేది.

మా అమ్మకి ఒక్కడే అన్నయ్య. నారాయణ మావయ్య అనేవాళ్ళం. బంధువర్గంలో అతడు ఆవే శపరుడు అనే ముద్రను వేయించుకున్నాడు. ఆప్పటి రోజుల్లో రాజకీయాల్లో తిరిగి చెడు తిరుగుళ్ళకు అలవాటుపడ్డాడు. ఆ రోజుల్లో మావయ్యకు పెళ్ళి చేద్దామనుకుంటే పిల్ల దొరకడమే కష్టమయిందిట. అతికష్టం మీద మా తాతయ్య ఒక పేదింటి పిల్లను తెచ్చి మావయ్యకు పెళ్ళి చేశాడుట. ఎన్ని ఏళ్ళు గడిచినా పిల్లలు కలగలేదుట. మా అత్తయ్య ఎన్నో నోములూ, వ్రతాలూ చేసేదిట. కాని మా మావయ్య చేసిన ఘనకార్యాల మూలంగా పిల్లలు పుట్టరని తేలిపోయిందిట. అత్తయ్య పోరుపడలేక బంధువుల్లోనే ఒక అబ్బాయిని తెచ్చి పెంచుకున్నారుట. ఆ అబ్బాయిని అతి గారాబంగా పెంచిందట మా అత్తయ్య. హమ్మయ్య! ఇంక నీ పోరు నాకు తగ్గిందనుకుని మావయ్య అత్తకు ఆ కుర్రాణ్ణి విడిచిపెట్టి పూర్తిగా రాజకీయాల్లో మునిగిపోయాడు. అలా వాళ్ళ ఆస్తి కూడా చాలా వరకు దెబ్బతిన్నది. వాళ్ళ బ్బాయి చదువు సంధ్యల్లో వెనకబడ్డా తండ్రి గుణాలు పుణికి పుచ్చుకున్నాడు. వాళ్ళ నాన్న పలుకుబడి ఉపయోగించు కొని చిన్ననాడే బాగా ఎదిగిపోయాట్ట. అటువంటి ఆ బావ రాసలీలలు అన్నీ ఇన్నీ కావని ప్రతీతి.


పెళ్ళి చేస్తే స్థిరపడతాడు. అన్నీ సర్దుకుంటా యని మా అత్తయ్యకు ఎవరో చెప్పారు. అటువంటి పరిస్థితిలో అత్తయ్యకు నా మీద కన్ను పడింది. దాంతో మా ఇంటికి రాకపోకలు బాగా పెరిగాయి. అమ్మ - నాన్నకు చెవిలో ఇల్లు కట్టుకొని పోరింది. అమ్మకు మేనరికపు సంబరం, నాన్నకు తక్కువలో తన బరువు తీరిపోతుందని సరదా!

ఎప్పుడో చిన్నప్పుడే తన నోరు నొక్కేశారు. హాయిగా నవ్వడం ఆనాడే మరిచిపోయింది తను. చిన్ననాటి చలాకీతనం ఏనాడో పోయింది. అయినా తనను చూసి అంతా ఎంతో మురిసిపోతుంటారు. అందం, చందం ఉన్న లక్షణమైన పిల్ల అని అంటారు. ఎంతో ఓర్పూ, నేర్పూ ఉన్న అమ్మాయి అంటారు. బిరుదులిచ్చి రెక్కలు విరుస్తారు వీళ్ళు అనుకునేది ఇటువంటి వాళ్ళను చూసి. ఇప్పుడు పెళ్ళి విషయంలో కూడా తన ప్రమేయం ఏమీలేదు. పెద్ద వాళ్ళు మాట్లాడుకున్నారు. అంతా అట్టహాసంగా నవ్వుకున్నారు.

ఎప్పుడూ పోట్లాడుకునే అమ్మా నాన్నలు కూడా ఈ విషయంలో కలిసిపోయి నవ్వుకున్నారు. పోకిరీ బావతో పెళ్ళి కుదిర్చాడు. నన్ను నోరెత్తనివ్వ లేదు. నాకు ఆ శక్తీ లేదు, ఆసక్తీలేదు. వీడు కాకపోతే ఇంకొకడితో ముడిపెడతారు. ఏ రాయైతేనేం అని ఊరుకున్నాను ఆ క్షణంలో.

కాని పెళ్ళి పీటల మీద కూర్చున్న దగ్గర్నుంచీ నాకు భవిష్యత్తు ఏమిటా అని భయంగా ఉంది. ఆ భయంలో ఏవేవో ఆలోచనలు! ఇలా మౌనంగా రెక్కలు విప్పి భయంతో నా మనసు ఎటో పారిపో తోంది. ఈనా పరిస్థితిని చూసిన ఈ పెళ్ళి వారు మాత్రం నన్ను ఎంతఓర్పు, ఎంత నేర్పో అంటుంటే మాత్రం ఎందుకో నాలో నాకే నవ్వొస్తోంది. పెళ్ళి పందిరిలో ఎవరో 'సిగ్గూ పూబంతి' అంటూ పాట కూడా అందుకున్నారు. ★


మీ పగిలిన పాదాల కోసం
ఏడు రోజుల అద్భుతం




వాస్తవానికి వాడిన తొలిరోజు నుంచే లింక్ పని చేయడం ప్రారంభిస్తుంది. వారం రోజులలో పూర్తి ఫలితం కనిపిస్తుంది★. రెండు దశాబ్దాలుగా అశేష ప్రజానీకం వాడుతున్న అద్భుత ఆయుర్వేద ఔషధం లింక్. దీనివల్ల ఎలాంటి దుష్పరిణామాలు ఉండవు. కాళ్ళకు నివారణగా కూడా దాన్ని ఉపయోగించవచ్చు. కాబట్టి ఈ రోజే లింక్ వాడండి. పగిలిన కాళ్ళపై ఇంద్రజాలాన్ని సృష్టించండి.

* As observed in our tests.




Available at all medical shops.

LINKLAB PVT. LTD.
87/88, Swapnalok, S.D. Road, Secunderabad - 500 003, India.
Sole Distributors : M/s. Sai Iswaraya Pharmaceuticals 4-4-230, 1/D, Sultan Bazaar, Inder Bagh, Hyderabad. Tel. 6500277.
M/s. K.C. Pharma, 11-33-23, Thatakulavari Street, Vijayawada. Tel. 564562

everest/H/12/99 Tel